మూడు జిల్లాల ఇంటర్ విద్యార్థినులకు శిక్షణ

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1: కేజీబీవీల్లో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ కోర్సులు పూర్తి చేసి ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసిన విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నారు. ఖమ్మంజిల్లాతోపాటు భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల విద్యార్థినులకు ఖమ్మంలో శిక్షణ కల్పిస్తున్నారు. జిల్లాలోని ఖమ్మం రూరల్ కేజీబీవీలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని డీఈవో సోమశేఖరశర్మ ప్రారంభించారు. ఎప్‌సెట్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)ను ఎంపిక చేసిన 210 మంది విద్యార్థినులకు రూరల్ కేజీబీవీలోనే అకామిడేషన్ కల్పిస్తూ నెలరోజులపాటు మే 1 వరకు శిక్షణ కల్పించేలా షెడ్యూల్ రూపొందించారు. మూడు జిల్లాల్లో ఉన్న పీజీసీఆర్‌టీల ద్వారా విద్యార్థినులకు నాణ్యమైన శిక్షణ అందించనున్నారు. సబ్జెక్ట్‌ల వారీగా ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహించడంతోపాటు నమూనా పరీక్షలు నిర్వహించనున్నారు. మూడు జిల్లాలకు చెందిన జీసీడీవోలు, స్పెషల్ ఆఫీసర్ ఆసియాబేగం, ఝాన్సీ పాల్గొన్నారు.

ఫోన్లు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరి

సెల్‌ఫోన్లను అప్పగిస్తున్న ట్రైనీ ఐపీఎస్ మౌనిక

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 1: సెల్‌ఫోన్లు కొనుగోలు చేసే సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని ట్రైనీ ఐపీఎస్ మౌనిక అన్నారు. ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులకు ఆమె తిరిగి వాటిని రికవరీ చేయించి ఆదివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫోన్ పోగొట్టుకున్న సమయంలో సీఐఆర్ యాప్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ సహాయంతో ట్రేస్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఖమ్మం రూరల్ ఎస్సై రామారావు, కుష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నిందితులకు జైలు

ఖమ్మంలీగల్, ఏప్రిల్ 1 : గంజాయి కేసులో నలుగురు నిందితులకు 20ఏండ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి సోమవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2021, సెప్టెంబర్ 29న ఖమ్మం రూరల్ పోలీసులు కోదాడ క్రాస్‌రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో రెండు వాహనాలను తనిఖీ చేయగా వాటిలో 170 కిలోల 190 గ్రాముల గంజాయి దొరికింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులైన బొబ్బిలి సాయి, టి.వెంకట సత్యనారాయణ అలియాస్ శ్రీను, గంజి వెంకటరావు, జి.నాగరాజుపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువైందని భావిస్తూ పైవిధంగా తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తా వెంకటేశ్వర్లు వాదించగా, వారికి కోర్టు కానిస్టేబుల్ కె.తిరుమలరావు, లైజన్ ఆఫీసర్ భద్రునాయక్, శ్రీనివాసరావు, హోంగార్డు ఆయూబ్ సహకరించారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: డీఎం

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1: ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా ప్రయాణీకుల సౌకర్యార్థం వేసవిలో బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. టీఐ రాంకుమార్, ఎస్ఎం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

'రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాం'

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1: కిష్టారం ఓసీలో గత నెల 30న నిర్వహించిన ప్రొడక్షన్ డే సందర్భంగా ఒక్క రోజులోనే ఆల్‌టైం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు కిష్టారం పీవో నర్సింహారావు తెలిపారు. 28.01.2023 సాధించిన 12,942.28 లక్షల టన్నులను ఈ ఏడాది అధిగమించామన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

కాకతీయ డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు

సత్తుపల్లి, ఏప్రిల్ 1: పట్టణంలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తొలుత కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ జి.వీరారెడ్డి, శ్రీనివాసరావు, ప్రవీణ్‌రెడ్డి, ఎం.శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో త్రివేణి ప్రిన్సిపాల్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1: నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పాఠశాలకు చెందిన రిషివేంద్ర, సాయిధీరజ్, జగదీప్, ప్రణయ్, ఇశాశ్రీ, నిఖిత సత్తా చాటారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

'ఎస్‌బీఐటీ'లో ముగిసిన వర్క్‌షాపు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఐదురోజులుగా జరుగుతున్న ఐడియాథాన్ వర్క్‌షాపు సోమవారం ముగిసింది. ఆర్‌డీఐవో ఆధ్వర్యంలో శిక్షణ కల్పించగా 47 కొత్త ఆలోచనలను ప్రదర్శించి బహుమతులు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడిగా నర్సింహారావు

సత్తుపల్లి, ఏప్రిల్ 1: కొత్తగూడెం ఏరియా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షునిగా కిష్టారం ఓసీ పీవో ఎం.నర్సింహారావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా పనిచేస్తున్న జేవీఆర్ ఓసీ పీవో వెంకటాచారి కార్పొరేట్ ఏరియాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నర్సింహారావును ఎన్నుకున్నారు.

'పోలీసుల అతిప్రవర్తనే గొడవకు కారణం'

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 1: సత్తుపల్లి నియోజకవర్గంలోని బుగ్గపాడులో పోలీసుల అతిప్రవర్తన కారణంగానే దాడులు జరిగాయని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోడు భూముల విషయమై రెండు గిరిజనవర్గాలకు చెందిన వారు గొడవకు దిగితే సీఐ, పలువురు కానిస్టేబుళ్లు సివిల్ డ్రెస్‌లో వెళ్లి మహిళల పట్ల దురుసుగా వ్యవహరించారని అన్నారు. అసభ్య పదజాలాన్ని ఉపయోగించిన తర్వాతనే గిరిజనులు పోలీసులపై తిరగబడ్డారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్యూల్‌పై పోలీసులు తప్పుడు కేసును బనాయించి అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. నవీన్‌నాయక్, ధరావత్ లక్ష్మి, రచ్చ సుజాత, లగావత్ లలిత పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

సీఎస్ వీసీలో ఖమ్మం నుంచి మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 1: రానున్న రెండు నెలల పాటు పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో సోమవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నూతన కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గౌతమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. వేసవిలో తాగునీటి సరఫరాపై ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన పనులను పాఠశాలలకు పునఃప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, వివిధ శాఖల జిల్లా అధికారులు విద్యాసాగర్, సన్యాసయ్య, వినోద్, చంద్రమౌళీశ్వరరావు, సదాశివకుమార్, విజయనిర్మల, చందన్‌కుమార్, శ్రీలత, మురళీధర్‌రావు, హరికిషన్, డాక్టర్ మాలతి, సోమశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి: ఎంపీ నామా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా, చిత్రంలో ఎమ్మెల్సీ మధు

కొణిజర్ల, ఏప్రిల్ 1: పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించేందుకు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మండలంలోని తీగలబంజరలో బీఆర్ఎస్ నాయకుడు పోట్ల శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతుండగా ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా మధు కలిసి సోమవారం ఆయనను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యకర్తలంతా నెల పాటు పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు విజయం తథ్యమని అన్నారు. జడ్పీటీసీ పోట్ల కవిత, నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, బెల్లం వేణు, బోడపోతుల బాబు, లకావత్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతకానిలో బీఆర్ఎస్ సమావేశం: జడ్పీ చైర్మన్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

చింతకాని, ఏప్రిల్ 1: చింతకాని మండల స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొద్దుటూరులో శబరి కళ్యాణ మండపంలో మండలానికి చెందిన 26 గ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామారావు, గడ్డం శ్రీనివాసరావు, పఠాన్ షబ్బీర్‌ఖాన్, జలగబోయిన కృష్ణ, పొనుగోటి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరప్రసాద్‌కు ఎంపీ నామా పరామర్శ

ఖమ్మం, ఏప్రిల్ 1: ఖమ్మం ఉపేంద్రయ్యనగర్‌లో నివాసం ఉంటున్న ఖమ్మంరూరల్ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. సోమవారం ఎంపీ నామా నాగేశ్వరరావు ఖమ్మంలోని వరప్రసాద్ ఇంటికెళ్లి ఆయన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ నేతలు బెల్లం వేణు, సింహాద్రియాదవ్, ముత్యాల వెంకట అప్పారావు, చీకటి రాంబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 1: మండలంలోని పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవికుమార్ తెలిపారు. మూడు సబ్‌స్టేషన్ల పరిధిలోని పిండిప్రోలు, వెదుళ్లచెరువు, తిమ్మక్కపేట, తాళ్లచెరువు, తెట్టెలపాడు, గోపాలపురం, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట, పడమటితండా గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని అన్నారు.

సత్తుపల్లి, ఏప్రిల్ 1: సత్తుపల్లి మండలంలోని పాకలగూడెం ఫీడర్ 33/11 కేవీ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ సుజాత సోమవారం తెలిపారు. పాకలగూడెం, నారాయణపురం, కిష్టాపురం, తుంబూరు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నామని అన్నారు.

ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1: ప్రభుత్వ పాఠశాల స్థలంలో పంచాయతీ భవనం నిర్మించడం పట్ల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఉపాధ్యాయురాలిని డీఈవో సోమశేఖరశర్మ సస్పెండ్ చేశారు. కలెక్టర్ వీపీ గౌతమ్ పర్యటనలో భాగంగా తల్లాడ మండలంలోని మల్సూర్‌తండా ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో పంచాయతీ భవనం నిర్మించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు చర్యలు తీసుకోవాలని డీఈవోని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పాఠశాల హెచ్ఎంని సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.

జక్కేపల్లి శివాలయంలో చోరీ


హుండీని పరిశీలిస్తున్న పోలీసులు

కూసుమంచి, ఏప్రిల్ 1: బాలకోటేశ్వరస్వామి ఆలయం గేటు తాళాలు పగులగొట్టి హుండీని డబ్బులు తీసుకొని పోయిన ఘటన ఆదివారం రాత్రి జక్కేపల్లి సమీపంలోని వల్లాపురంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. జిల్లా సరిహద్దు గ్రామాలైన చనుపల్లి, జక్కేపల్లి వల్లాపురం గ్రామాల ఉన్న బాలకోటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి హుండీని తీసుకెళ్లి అందులో డబ్బులను తీసుకెళ్లారు. సోమవారం పూజారి ఇంగువ ప్రసాద శర్మ తాళాలు పగులగొట్టిన విషయం గమనించి వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డికి చెప్పడంతో ఆయన నడిగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

పెనుబల్లి, ఏప్రిల్ 1: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చెరుకూరి రామసూర్యనారాయణ, రానా విరాళంతో ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు సోమవారం ప్రారంభించారు. ఆర్థిక సాయం అందించిన చెరుకూరి రామసూర్యనారాయణ, రాధ, గంగా, శ్రీను, నరసింహారావును పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌వో వెంకటరమణ పాల్గొన్నారు.

'కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి'

సత్తుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

సత్తుపల్లి, ఏప్రిల్ 1: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని జిల్లా సహకార అధికారి మురళీధరరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్‌కుమార్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీలత అన్నారు. సోమవారం వారు మండల పరిధిలోని బేతుపల్లి సొసైటీ ఆధ్వర్యంలో నారాయణపురం, బేతుపల్లి, గంగారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సివిల్ సప్లై డీటీ సత్యనారాయణ, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆసీఫ్ అన్వర్, ఏఈవో ఆశాజ్యోతి, సెక్రెటరీ వీరాస్వామి, ఇన్‌చార్జ్‌లు వెంకటేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

చింతకానిలో..

చింతకాని, ఏప్రిల్ 1: మండల పరిధిలోని చిన్నమండవలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగులవంచ సొసైటీ సీఈవో యాలముడి శ్రీనివాసరావు ప్రారంభించారు. రైతులు పట్టా పాస్‌బుక్, బ్యాంక్, ఆధార్‌కార్డు, ఏఈవో ధృవీకరణ పత్రాలు సొసైటీలో అందించాలని సీఈవో శ్రీనివాసరావు తెలిపారు.

'ఆయిల్‌పాం ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించండి'

తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న రైతులు

వేంసూరు, ఏప్రిల్ 1: మండలంలోని కల్లూరుగూడెంలో నిర్మించే ఆయిల్‌పాం ఫ్యాక్టరీ నిర్మాణానికి స్థానికులు సహకరించాలని ఆయిల్‌పాం రైతులు కోరారు. మండలంలోని మర్లపాడులో మందపాటి కేశవరెడ్డి ఇంట్లో సోమవారం జరిగిన రైతుల సమావేశంలో ఆయిల్‌పాం రైతుల సంఘం నాయకుడు బండి గురునాథరెడ్డి మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు ఫ్యాక్టరీ పనులు త్వరగా ప్రారంభించేలా ఆదేశించాలని వినతిపత్రం అందజేశారు. బండి రాఘవరెడ్డి, జగన్మోహన్‌రావు, రాచూరు గంగరాజు, తాతారెడ్డి, మామిళ్లపల్లి వెంకటేశ్వరరావు, నున్న రంగారావు, అంజిరెడ్డి, మందపాటి మహేశ్వరరెడ్డి, నాని, కలపాల శేఖర్, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, ఎండీ ఫైజుద్దీన్ పాల్గొన్నారు.

జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'నేరేళ్ల'


శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు

ఖమ్మం లీగల్, ఏప్రిల్ 1: ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేరేళ్ల శ్రీనివాసరావు గెలుపొందారు. మార్చి 28న జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల కౌంటింగ్‌ను సోమవారం సాయంత్రం ప్రారంభించి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించారు. మొత్తం 946 ఓట్లకు 757 మంది న్యాయవాద ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేరేళ్ల శ్రీనివాసరావు తమ సమీప ప్రత్యర్థి కన్నెబోయిన నాగేశ్వరరావుపై 352 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చింతనిప్పు వెంకటేశ్వరరావు 289ఓట్ల మెజార్టీతో, గ్రంథాలయ కార్యదర్శిగా కన్నెగంటి గోపి 21ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మిగిలిన పోస్టులకు గత నెలలోనే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉపాధ్యక్షుడు కె.ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కండే వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఇజ్జగాని శ్రీనివాసరావు, క్రీడల కార్యదర్శిగా అలవాల యుగంధర్‌రావు, మహిళా ప్రతినిధిగా తన్నీరు లలిత ఉన్నారు. అనంతరం వారితో ఎన్నికల అధికారులు ఖమ్మం కోర్టు బార్ అసోసియేషన్ హాలులో ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా న్యాయమూర్తులను కలిశారు. ఎన్నికల అధికారులుగా మారగాని శ్రీనివాసరావు, కూరపాటి శేఖర్‌రాజు, రాయల పావెల్ వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

అనధికారికంగా లాకులు ఎత్తిన రైతులు?

వృథాగా పోతున్న తాగునీరు

కాలువలో ప్రవహిస్తున్న నీరు

లాకుల్లోంచి వృథాగా పోతున్న తాగునీరు

వైరా రూరల్, ఏప్రిల్ 1: వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు పరిధిలోని ఎడమ కాల్వ పరిధిలోని పినపాక, కేజీ సిరిపురం గ్రామాలకు చెందిన కొందరు రైతులు మెట్ట పొలాల్లో మొక్కజొన్న, మినుము పంటలు వేసి వైరా ఎడమ కాల్వ లాకులను అధికారులకు తెలియకుండా ఎత్తడంతో సాగునీరు వృథా అవుతోంది. పది రోజులుగా రైతులు కాల్వ పెద్ద గేట్లు ఎత్తి అనధికారికంగా నీరు వదలడం ద్వారా వైరా ప్రాజెక్ట్ నీటి గేటు పడిపోయి వేసవిలో తాగునీటిపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

రఘునాథపాలెం, ఏప్రిల్ 1: వరంగల్ జిల్లాలోని తెలంగాణ గిరిజన సైనిక్ పాఠశాలలో చేరేందుకు 6వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 7వ తేదీన జరుగుతుందని రఘునాథపాలేనికి చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ ప్రతిభ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.బాలస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

'టీబీ రహిత సమాజమే లక్ష్యం'

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న అధికారులు

సత్తుపల్లి, ఏప్రిల్ 1: టీబీ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని టీబీ నోడల్ పర్సన్ శ్రీకర్, టీబీ చికిత్సా సూపర్‌వైజర్ వై.సురేశ్ అన్నారు. సోమవారం కల్లూరు మండలం వాచ్యానాయక్‌తండాలో డాక్టర్ ఇస్రాత్ తపస్వి ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు పరీక్షలు నిర్వహించి టీబీపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ అవగాహన కలిగి స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్.సంజీవ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ముత్తారావు, నర్సింగ్ ఆఫీసర్ సదా, ఆశా రమాదేవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కారేపల్లి, ఏప్రిల్ 1: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్తతండాకు చెందిన అజ్మీర బీముడు తన కుటుంబ సభ్యులతో ఆటోలో ఖమ్మం వెళ్తున్నారు. కారేపల్లి క్రాస్‌రోడ్ నుంచి ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొట్టడంతో ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బీముడుకు భార్య హిరాణి, కుమారుడు నాగరాజుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

లిటిల్‌ఫ్లవర్ విద్యార్థులు ప్రతిభ

సత్తుపల్లి, ఏప్రిల్ 1: కల్లూరు లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న మేకా సిరిచందన ప్రతిభ కనబరిచినట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. పీవోఈ పరీక్ష రాసి రాష్ట్రంలో అత్యంత అరుదైన ప్రసిద్ధి చెందిన గౌలిదొడ్డి కళాశాలలో ఎంపీసీలో సీటు సాధించడంపై సిరిచందనను అభినందించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వైరారూరల్, ఏప్రిల్ 1: వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో బొజ్జ మురళీకృష్ణ వర్ధంతి సందర్భంగా ధనలక్ష్మి కుమారుడు శివకృష్ణ సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు తెలిపారు. మౌనిక, కొణతాలపల్లి సుజిత్, సచేతన్ కృష్ణ, కొణతాలపల్లి వెంకటసుబ్బారావు, పెనుగొండ ఉపేంద్రరావు, చింతోజు నాగేశ్వరరావు, గంజినబోయిన రామకృష్ణ, తాడికొండ రాము, విజయ, నర్సింహారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

'ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి'

వేంసూరు, ఏప్రిల్ 1: ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. మర్లపాడులో ఉపాధి కూలీలు సమావేశంలో ఆయన మాట్లాడారు. పని ప్రదేశాల్లో టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పట్టుబడిన మద్యం బాటిళ్లతో ఎక్సైజ్ అధికారులు

పెనుబల్లి, ఏప్రిల్ 1: మండలంలోని వీఎం బంజరకు చెందిన కాటేపల్లి ప్రసాద్ షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను ఎక్సైజ్ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఖమ్మం సీఐ కరుణశ్రీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

బీజేపీ ఎర్రుపాలెం అధ్యక్షుడిగా నరసింహారావు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 1: బీజేపీ మండల అధ్యక్షుడిగా నూతక్కి నరసింహారావును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'నవోదయ'కు ఎంపికైన 'శ్రీనిధి' విద్యార్థి

మధిర రూరల్, ఏప్రిల్ 1: నవోదయ 5వ తరగతి ఎంట్రన్స్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని ఆత్కూరు గ్రామంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి సోహెల్‌తన్వీర్ ఎంపికయ్యారు. సీటు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కరస్పాండెంట్ బీ.అంజన్‌బాబు, డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు అభినందించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1: విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవా విభాగం ఆధ్వర్యంలో సోమవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అగ్ని ప్రమాదాలపై ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఫైర్ బుల్లెట్, అగ్నిమాపక యంత్రంలో ఉండే పరికరాలు, ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించి ప్రాక్టికల్‌గా విన్యాసాలు చేసి చూపించారు. ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, ఫైర్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ వితరణ

చింతకాని, ఏప్రిల్ 1: హైదరాబాద్‌లోని నోష్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలకు రూ.1.84 లక్షల విలువైన ఫర్నిచర్‌ను సోమవారం వితరణగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం గర్వకారణమని, పీజీహెచ్ఎం బీరెల్లి రమాదేవి పేర్కొన్నారు. హెచ్ఎం రమాదేవి, నోష్ ల్యాబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అమృతకు స్థానం

అమృతకు సర్టిఫికెట్ అందిస్తున్న కమాండెంట్

సత్తుపల్లి, ఏప్రిల్ 1: మండలంలోని బేతుపల్లికి చెందిన నల్లంటి మోహన్ కుమార్తె అమృత తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించింది. పట్టణంలోని విశ్వశాంతిలో 5వ తరగతి చదువుతున్న అమృత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వడగళ్లు ఎలా ఏర్పడతాయి...అనే అంశంపై వినూత్నంగా విశ్లేషణ ఇచ్చినందుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు చేసుకున్నది. అమృతకు గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు సర్టిఫికెట్ అందజేశారు.